# వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 03 ఫిబ్రవరి 2024


## కనుమ పోలేరమ్మ గుడిలో చోరీ



బ్రహ్మంగారిమఠం, ఫిబ్రవరి 2(ప్రభాతవార్త )

జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారికి చుట్ట కాల్చుకునేందుకు నిప్పు తెచ్చిన గ్రామదేవత అయిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం నందు గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దేవాలయం ఇనుప కటాంజనం తాళాలు పగులకొట్టి మూడు నెలలుగా భక్తులు సమర్పించిన హుండీలోని డబ్బులు చోరీకి పాల్పడినట్లు బ్రహ్మంగారిమఠం సిబ్బంది పేర్కొన్నారు. రోజూలాగే శుక్రవారం ఉదయం విధినిర్వహణలో భాగంగా దేవాలయం వద్ద పూజారి ప్రసాద్, అటెండర్ పవన్‌కుమార్ ఆలయంలోకి వెళ్ల హుండి చోరి అయినట్లు గుర్తించి దేవస్థాన యాజమాన్యానికి ఎస్ఐ విద్యాసాగర్‌కు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ విద్యాసాగర్ కడప నుంచి డాగ్ స్క్వాడ్ పరిశీలించి ఆధారాలు లభించక పోవడంతో మర్చులా క్లూస్ టీమువారిని రప్పించి హుండి వద్ద చేతి వేళ్ల ప్రింట్‌ను తీసుకెళ్లారు. ఈ హుండిలో ఎక్కువమొత్తంలో డబ్బు, వెండి ఉండవచ్చని స్తానికులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రూపాయలు నూతన గుడి నిర్మాణం చేపట్టినప్పటికీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడంతో ఆలయ అధికారులు గ్రామస్థులు, భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమ్మవారి వద్దకు ప్రతినిత్యం భక్తులు వస్తుంటారని ఆడవారి కోసం కనీసవసతులైన మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టకపోవడం సిగ్గుచేటని గ్రామస్థులు పేర్కొన్నారు.

**వార్తకు స్పందన**

## ఇద్దరికి నోటీసులు జారీ చేసిన కమిషనర్ కృష్ణ

బద్వేలు,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో గోల్ మాల్ వ్యవహారంపై ఇద్దరికి మున్సిపల్ కమిషనర్ కృష్ణ నోటీసులు జారీ చేశారు. ఆడుదాం గోల్‌మాల్ అనే శీర్షిక వార్తలో ప్రచురించిన నేపథ్యంలో అధికారులు స్పందించారు. 35వ వార్డు సచివాలయంకు సంబంధించిన టీమును క్రికెట్ పోటీలలో ఆడనివ్వకుండా ఎస్‌కేడీ నగర్ సచివాలయం కింద క్రీడాకారులను పోటీలకు పంపడంపై మున్సిపాలిటీలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్‌కు, 35వ వార్డు సచివాలయ అడ్మిన్‌లు గోల్‌మాల్ చేసినట్లు తెలుసుకున్న అధికారులు ఇరువురికి నోటీసులుజారీ చేశారు. ఈ విషయంపై కలెక్టర్ సీరి యస్‌గా ఉన్నారని తెలిసింది. ఆర్డీవోకు కూడా విచారణ చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే శుక్రవారం క్రీడాకారులు పోటీలలో గెలుపొందినపుడు ఇచ్చిన షీల్డ్‌లను మున్సిపల్ కమిషనర్, చైర్మన్‌లకు కోటవీధి సచివాలయ టీము వారు వెనక్కు ఇచ్చేసి నిరసన వ్యక్తం చేస్త వాగ్వివాదానికి దిగారు. పొరపాటు ఎక్కడ జరిగాయో తెలియదు కాని, క్రీడాకారులను అవమానపరిచారని కొంత మంది ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గొడవ చేశారు. ఇంత జరుగుతున్నా ఇదంతా నిర్వహించేందుకు కారణం కంప్యూటర్ ఆపరేటర్ అని తెలుసుకుని చర్యలు తీసుకునేందుకు 35వ వార్డు అడ్మిన్‌పై కూడా నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. నోటీసులు పొందిన ఇరువురు కడప కలెక్టర్ వద్దకు వెళ్లి వివరణ ఇవ్వనున్నట్లు కమిషనర్‌కు తెలిపారు.

### ఇంటర్మీడియట్ పరీక్షలను

# పకడ్బందీగా నిర్వహించాలి

### – జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్



రాయచోటి, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త :

ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాల్ నందు 2023-24 సంవత్సరానికి సంబంధించి మార్చి 1 నుండి 20 వరకు అన్నమయ్య జిల్లాలో జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ, ఏపిఎస్ ఆర్టీసి, పోలీసు తదితర శాఖ అధికారులతో సమన్వయ కమిటీతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, కాపీలు ఎట్టి పరిస్థితుల్లో జరగకూడదని అన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కృష్ణయ్య, జిల్లా జాయింట్ కలెక్టర్‌కి జిల్లాలో జరగబోతున్న పరీక్షల గురించి వివరించారు. జిల్లాలో మొత్తం 29,833 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు రాయబోతున్నారని, వీరిలో మొదటి సంవత్సరం 14,731 మంది, రెండవ సంవత్సరం 15,102 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 5 నుండి 20 వరకు జరగబోతున్నాయని తెలిపారు. పర్యావరణానికి సంబంధించిన పరీక్షను 3వ తేదీ నుంచి 23వ తేదీ వరకు వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ పరీక్షలను ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుపుతున్నట్లు వివరించారు. పరీక్షల నిర్వహణ సమయంలో తగిన చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని ఆ శాఖ వారిని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ విద్య, పోలీసు, వైద్య, ఎస్పీడిసిఎల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### తుది ఓటరు జాబితా

# ఫారాలను పక్కాగా పరిశీలిస్తాం

### - పోలింగ్ కేంద్రాలలో వందశాతం కనీస సౌకర్యాల ఏర్పాటుకు కృషి

### - జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



రాయచోటి, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త :

అన్నమయ్య జిల్లాలో తుది ఓటరు జాబితా ప్రచురించిన పిదప అందిన ఫారాలను పక్కాగా పరిశీలన చేసి త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. శుక్రవారం విజయవాడలోని ఎలక్షన్ కమిషన్ కార్యాలయం నుండి 2024 తుది ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు దరఖాస్తుల పరిష్కారం 18-19 యువ ఓటర్ల నమోదు, ఎన్నికల సన్నద్ధతలో భాగంగా మానవ వనరులు ఎన్నికల శిక్షణ, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాల కల్పన, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, వెబ్ కాస్టింగ్, ఈవీఎం వివిధ ప్యాట్ల భద్రత, ఎన్నికల నిర్వహణ ఖర్చు తదితర అంశాలపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, ఛీఫ్ ఎలక్టోరల్ అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, అడిషనల్ ఎస్పీ రాజకమల్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2024 తుది ఓటరు జాబితా ప్రచురించిన పిదప రాజకీయ పార్టీలు, ఇతరులు నుంచి అందిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, ఇంకనూ సుమారు 16,500 దరఖాస్తులను పరిష్కరించాల్సి ఉందన్నారు. వీటిని పూర్తిగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని వివరించారు. తుది ఓటరు జాబితాపై 604 చేర్పులు, 189 తొలగింపులకు విజ్ఞప్తులు వచ్చాయన్నారు. వీటిని కూడా పరిశీలిస్తామన్నారు. జిల్లాలో 18-19 సంవత్సరాల యువత 31.700 మందిని నమోదు చేశామన్నారు. ఇంకా సుమారు 19వేల మంది ఓటర్లను నమోదు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో వంద శాతం కనీస సౌకర్యాలు ఏర్పాటుకు కృషి చేస్తామని, ప్రస్తుతం 16 కేంద్రాలలో మరుగుదొడ్లు లేవని, వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకొంటామన్నారు. ఈవీఎంలు, వివి ప్యాట్‌లకు జిల్లా కేంద్రంలోని గోదాములో తగిన భద్రత, సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రం నిమిత్తం అనువైన భవనాలను పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో సమస్యాత్మక షోడో జోన్ పరిధిలోకి వచ్చే పోలింగ్ కేంద్రాల గుర్తింపు కూడా చేపట్టినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ జిల్లాలో అందిన ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలన పూర్తి చేసి అందిన అన్ని ఫామ్‌లను తప్పని సరిగా పరిష్కరించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి కమిషన్ జారీ చేసిన నిబం ధనలు, మార్గదర్శకాలు, రిటర్నింగ్ అధికారుల హ్యాండ్‌బుక్, చెక్‌లిస్టు తదితరాపై క్షుణ్ణంగా అవగాహన కలిగించుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఓ సత్యనారాయణ, ఎస్డిసి శ్రీలేఖ, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భర్త, కుమార్తెపై హత్యాయత్నం

### - ఆత్మహత్యకు పాల్పడిన భార్య ... - కుటుంబంలో మనస్పర్థలే కారణం





కడప క్రైం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

కుటుంబంలో కలహాలు ఓ కుటుంబంలోని భర్త, కుమార్తె, భార్య ముగ్గరి ప్రాణాలమీదకు తెచ్చింది. ఈ సంఘటన కడప నగరంలోని టుటౌన్ పరిధిలో చోటు చేసుకుంది. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఓ గదిలో నిద్రిస్తున్న తన భర్త మహేష్(37)పై అనుమానంతో భార్య జ్యోతి (29) కాచిన నూనెను అమాంతంగా పోసేసింది. దీంతో అతను తీవ్రగాయాలపాలయ్యాడు. తరువాత ఆ గదిలుపులు వేసేసి కుమార్తె లక్ష్మినందన(14) నిద్రమాత్రలను ఇచ్చి బలవంతంగా మింగించింది. అనంతరం తాను కొన్ని నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. గుర్తించిన బంధువులు, కుమారులు హుటాహుటిన రిమ్స్‌కు తరలించారు. మహేష్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కడప టుటౌన్ ఎస్సై సంజీవరాయుడు తెలిపారు.

# జేఎస్ఎస్‌తోనే మెరుగైన వైద్యం

### జిల్లా వైద్యాధికారి డా॥ కొండయ్య





చిన్నమండెం, ఫిబ్రవరి 2(ప్రభాతవార్త):

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వీలు కలుగుతుందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె.కొండయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నమండెం-2 సచివాలయంలో సర్పంచులు అమీరాబీ, పుల్లమ్మల ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష-2 శిబిరాన్ని ఆయన సందర్శించారు. అక్కడ వైద్య పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన రోగులతో ఆయన మాట్లాడి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. శిబిరం వద్దకు వచ్చే ప్రజలకు వైద్య సిబ్బంది అందించే సేవలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పేషంట్ రిజిస్ట్రేషన్ జరుగు విధానం, ల్యాబ్ టెస్ట్స్, ఫార్మసీ, కంటి వైద్యశిబిరాలను సందర్శించారు. ఈ శిబిరంలో అందుతున్న వైద్యసేవల గురించి పీహెచ్‌సీ వైద్యాధికారి డా.సునీతరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. బీపీ, షుగర్, ఇతర వ్యాధులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఏజాస్‌ఆలీఖాన్, ఎంపీటీసీ రమేష్, ఈఓపీఆర్‌డీ పవన్‌కుమార్, ఏఓ వెంకటసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి రెడ్డికుమార్, సచివాలయ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


**షర్మిల రాకతో కాంగ్రెస్‌లో నూతనోత్సాహం**

బద్వేలు మాజీఎమ్మెల్యే కమలమ్మ

4లో



**సచివాలయం, హెల్త్ క్లీనిక్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి**

4లో


## చిరు వ్యాపారులకు చేయూతనివ్వండి

### – ముగ్గురాయి పంపకాల్లో న్యాయం చేయండి

### – చిరు, పల్వరైజింగ్ మిల్లుల యజమానుల మొర



ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట ఏపీఎండీసీ సంస్థను నమ్ముకొని దాదాపు 200 మంది పల్వరైజింగ్ మిల్లులను చిరు వ్యాపారులు బ్యాంకుల నుంచి అప్పులు చేసి రుణాలు తీసుకొని బిల్లులు నిర్మించుకున్నారు. సీఅండ్‌డీ గ్రేడ్ ఖనిజం సంవత్సరానికి రూ.20లక్షలు 5 సంవత్సరాలకు ఒక ముగ్గురాయి వ్యాపారస్థులు ఏపీ ఎండీసీ సంస్థతో టెండర్లు కొనుగోలు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. అసలే ముగ్గురాయి గనిలో ఖాళీ అవుతోంది. వేల మంది ఉద్యోగులు రోడ్డున పడే పరిస్థితి దాపురించింది. చిరు వ్యాపారులకు సకాలంలో ముగ్గురాయిని క్రమగా చేసి వారి జీవన ప్రమాణాన్ని మెరుగు పరచాలని చిరు ముగ్గురాయి వ్యాపారస్థులు అటు ప్రభుత్వాన్ని, ఇటు ఏపీఎండీసీ ఎండీ వెంకటరెడ్డిని కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముగ్గురాయి వ్యాపారస్థులు పై కనికరం చూపి ముగ్గురాయిని వ్యాపారస్థులుకు అందించి జీవన ఉపాధి కల్పించాలని వ్యాపారస్థులు కోరుతున్నారు.

# బెల్ట్ షాపుల్లో గణనీయంగా మద్యం విక్రయాలు

**మాముళ్ల మత్తులో సారా పోలీసులు-అధిక ధరలతో విక్రయిస్తున్న అక్రమ బెల్ట్ షాపుల యజమానులు**

రైల్వేకోడూరు,అర్బన్,జనవరి 29,ప్రభాతవార్త:

ప్రతిరోజు రైల్వే కోడూరు నియోజకవర్గంలో గణనీయంగా మద్యం విక్రయాలు, విక్రయించడం,ఇలాంటి వాటిని నిగా పెట్టి,నిరోధించాల్సిన కాకిలే మాముళ్ల మత్తులో,అక్రమ మద్యం విక్రయాలకు అనుమతులు ఇచ్చి,బాగానే దండుకోవడం దారుణం. దీనిని సారా పోలీసులే దగ్గరుండి మద్యం షాపులు సీజ్ చేయించాలి.అయితే ఒంటి మీద ఉన్న కాకిని కూడా మరచి మద్యం షాపుల్లో ఉన్న మద్యాన్ని ఒక్కో బాటిల్ పై అదునంగా 10,20 రూపాయలకు పూర్తి స్టాకు నంత తీసుకుని వాటిని మరో 20 రూపాయల అదనంగా పోలీసులే వారికి అండగా నిలిచి మద్యం షాపుల్లో విక్రయాలు చేసే ప్రభుత్వ ఉద్యోగులచే వీటిని విక్రయించేటట్లు చేయడం ఆశ్చర్యకరం. వీరిలా ఉంటే ఈ బాటిల్లను అదనపు రేటుకు కొనుగోలు చేసిన అక్రమ రహస్య విక్రయిదారులకు పోలీసుల అండతో ఒక్కో బాటిల్ పై అధిక రేట్లకు విక్రయించి మద్యం ప్రియులకు ఎలాంటి లోటు ఉన్న కిరాణా షాపులు,కూల్ డ్రింక్ షాపుల్లో పోలీసుల ఎదుటే వారు మద్యం ప్రియులకు అధిక రేట్లకు మద్యం ఉమ్ముతుంటే పోలీసులు కళ్ళతో చూస్తె కనమరుగవుతున్నారంటే,వారికి వచ్చే మామూళ్లు,వీరు అమ్మే యదేచ్ఛ విక్రయాలే సాక్ష్యం. పోలీసులు సహకరించి ఇలాంటి సామాజిక వ్యతిరేక పనులు చేయిస్తున్నారంటే,ఇంతకు మించిన దారుణం ఇంకొకటి ఉండదు.ఇంత జరుగుతున్నా పై స్థాయి అధికారులకు తెలిసినప్పటికీ,తెలియనట్లు వ్యవహరిస్తున్నారా? లేక మన కాకిలే చేతులు కలిపి సారా విక్రయిలు చేయించి,మామూళ్లు అంద జేస్తున్నారా అన్నది రోజు ఎక్కడ చూసినా చర్చలు చర్చలు గానే ఉన్నాయి.అయితే ప్రభుత్వానికి రావలసిన ఆదాయం గండి కొట్టడమే కాకుండా,ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహిరుస్తున్నారని పల్లూరు విశ్లేషకులు భావిస్తున్నారు.

### హామీలను వందశాతం అమలు చేసిన ఘనత

# సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదే

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



పీలేరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసిన ఘనత రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. శుక్రవారం కలకడ, కలికిరి మండలాల్లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు వైసీపీకే దక్కిందన్నా రు. 2014లో తెదేపా అమలు కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నా రు. ఈసారి తెదేపాకి ఓటు వేస్తే బూడిదలో పోసిన పన్నీరు అవుతుందన్నారు . నియోజకవర్గంలో జరిగిన అభివద్ధిని చూసి వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా నన్ను గెలిపించి రాష్టానికి రెండోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి పార్టీ గెలుపుకు కషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, నియోజకవర్గం పరిశీలకులు సహదేవరెడ్డి, ఎంపీపీ శ్రీదేవి, జడ్పీటీసీ ఆదిత్య , మండల కన్వీనర్ కమలాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రూ.2 కోట్లు విలువ చేసే 650 మొబైల్‌ఫోన్లు రికవరీ

### – బాధితులకు అందజేసిన జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్




కడప క్రైం, కార్పొరేషన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ఆర్టీసీ బస్టాండు, రైల్వే స్టేషన్లు తదితర రద్దీ ప్రాంతాల్లో మోసగాళ్లు మాయ మాటలు చెప్పి మొబైల్ ఫోన్లు అపహరిస్తుంటారని అలాంటి వారికి దూరంగా ఉండా లని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ సూచిం చారు. శుక్రవారం ఆయన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలి స్థానంలో నిలిచినట్లు ఆయన పేర్కొన్నారు. 650 మొబైల్ ఫోన్లు బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. వీటి విలువ సుమారు రూ.2కోట్లు ఉంటుం దన్నారు. బిల్లులు లేకుండా ఫోన్లు అమ్ముతామంటూ నమ్మబలికే వ్యకక్తులు సెల్ ఫోను దుకాణాలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు ప్రాంతాల్లో అనుమానాస్పదంగా సంచ రించే వారిపై సమీపంలోని పోలీసు స్టేషన్లకు లేదా సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం చేరవేయాలన్నారు.

## రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి లేదు

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:



రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి లేదు. కేంద్రం ఇచ్చిన నిధుల తోనే అభివృద్ధి. సంక్షేమ పథకాలు జగన్ సర్కార్ అందిస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్‌రెడ్డి అన్నారు. కడప పార్లమెంటరీ అధ్యక్షులుగా బొమ్మన సుబ్బరాయుడును పార్టీ నియమించిందని వెల్లడించారు. కడప బీజేపీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో బీజేపీ నేతలు వంగల శశిభూషణ్‌రెడ్డి, బొమ్మన సుబ్బరాయుడులు మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి బీజేపీ కడప లోక్ సభ ఎన్నికల కార్యాలయాన్ని వర్చువల్‌గా ప్రారంభించారని తెలిపారు. జాబ్ క్యాలెండరు అని నిరుద్యోగ యువతను సీఎం మోసం చేశారన్నారు. మహిళా మూర్తులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. రైతులను కూడా నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ దేశాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని 17 యూనివర్సిటీలు ఏపీకి వచ్చాయని తెలిపారు. జాతీయ రహదారులను ఇస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంటరీ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు, జిల్లా కన్వీనర్ జంగిటి సుబ్బారెడ్డి, కడప అసెంబ్లీ కన్వీనర్ బైరెడ్డి మధుసూదన్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్, బీజేవైఎం నాయకులు బత్తల పవన్‌కుమార్, బీజేపీ నాయకులు జయరాములు శాలివాహన పాల్గొన్నారు.

## సౌదీ అరేబియా జెద్దాలో భారత కాన్సులర్ జనరల్‌గా ఫహాద్ అహ్మద్ సూరి..

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త




మొదటి సారిగా ఏపీకి చెందిన కర్నూలు నగరానికి చెందిన ఫహాద్ అహ్మద్ సూరి అరబ్ దేశాలలో ప్రాముఖ్యత భావించే సౌదీ అరేబియా జెద్దాలో భారత కాన్సు లర్ జనరల్‌గా నియమితులవడం గొప్ప విషయమని ఏపీ ఎఎన్ఆర్టీ ఎస్ అధ్యక్షులు రాష్ట్ర ప్రభుత్వ ఎన్ఆర్ఐ సలహాదారులు మేడపాటి వెంకట్, డైరెక్టర్ ఇలియాస్ బీహెచ్‌లు అన్నారు. సౌదీ అరేబిఆ జెద్దాలో భారత కాన్సులర్ జనరల్‌గా ఫహాద్ అహ్మద్ సూరి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గతంలో కువైట్ భారత రాయబార కార్యాలయంలో ఫహాద్ అహ్మద్ సూరి పని చేశారన్నారు. మిషన్ వందే భారత్‌లో కీలక పాత్ర పోషించారని, అత్యవసర పరిస్థితుల్లో భారతీయులను భారత్‌కు తరలించడంలో కీలక పాత్ర పోషిం చారన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ఆక్సిజన్ నిల్వలను భారత్‌కు తరలిం చడంలో ముఖ్య పాత్ర పోషించారని తెలిపారు.

## మానవత్వం పరిమళించిన వేళ..

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



కడుపున పుట్టిన కన్నబిడ్డలే తమ తల్లిదండ్రులను ఆదరించకుండా రోడ్డున పడేస్తున్న తరుణంలో బృందాశ్రమం ఫౌండర్ బాల సుబ్బయ్య సుధరణలు మానవత్వంతో వారిని ఆదరించి అక్కున చేర్చుకోవడం గొప్ప విషయమని సమగ్ర శిక్షణ ప్రాజెక్టు ఆఫీసర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ యువజన జిల్లా కార్యదర్శి బేడా బుడగ జంగం జిల్లా నాయకులు పస్తం అంజి, టీడీపీ నేత వికాష్ హరికృష్ణలు అన్నారు. కడప అంజాద్ నగర్‌లో బృందా వృద్ధాశ్రమం ఫౌండర్ బాల సుబ్బయ్య ఆధ్వర్యంలో 9వ వార్షికోత్సవం సందర్భంగా వృద్ధుల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం బృందాశ్రమ ఫౌండర్లను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి, పస్తం అంజి, హరికృష్ణలు మాట్లా దుతూ తమ తల్లిదండ్రులను పట్టించుకోకుండా చూడకుండా ఎంతో మందిని గాలికి వదిలేశారని బాదను వ్యక్తం చేశారు. ముసలితనంలో అక్కున చేర్చుకుని ఆదరించాల్సింది పోయి రోడ్డున పడేస్తున్నారని అలాంటి వారిని తల్లి, తండ్రులుగా భావించి వారిని ఆదరించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో డా.వినయ్, ఓబులేసు, విష్ణువర్ధన్, రవి, ఈశ్వర్, విజయలక్ష్మీ, వెంకటేష్, రాజారావు, వైసీపీ నాయకులు శ్రీనివాసులు, ఇతర సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుల ఎన్నిక

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



బీజేపీలో కడప జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాధవరం వాసు, ఉపాధ్యక్షుడిగా జాకట బాలకృష్ణను ఎన్నుకున్నామని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిమూర్తి శ్రీరాములు తెలిపారు. ఎన్‌జీవో కాలనీలో బీజేపీ పార్లమెంటు కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం సర్వసభ్య సమావేశం నిర్వహించి ప్రధాన కార్యదర్శులను ఎన్నుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో పార్లమెంటరీ కన్వీనర్ సుబ్బరాయుడు, జిల్లా అధ్యక్షులు శశిభూషణ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్షులు బీజేపీ పార్టీ కార్యదర్తలు పాల్గొన్నారు.

## అమృత్‌నగర్‌కు మౌలిక వసతులు కల్పించాలని ధర్నా

ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు తహసీల్దారు కార్యాలయం వద్ద అమృతనగర్‌కు మౌలిక వసతులు కల్పించాలని ఆ కాలనీ వాసులు సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ 2008లో పేదలకు స్థలాలు ఇచ్చారు. కానీ వసతులు కల్పించకుండా వదిలేశారని అయినా కూడా పేద ప్రజలు దాదాఉగా రూ.2లక్షలు ఖర్చు చేసి బేస్‌మెంట్ వేసుకున్నారు. అయితే మౌలిక వసతులు కల్పించకపోవడం వల్ల అక్కడ వేసుకున్న బేస్ మట్టాలు శిథిలావస్థకు చేరాయి. ఈ రకంగా అధికారులు పట్టించుకోకపోతే సోమవారం ఎమ్మార్వో కార్యాలయానికి తాళాలు వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లత, పద్మావతి, సుహాసిని, హసీనా, అయ్యవార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు శూన్యం

కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త




కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ మొత్తం అబద్దాలతో కూడి విద్యా రంగానికి తతీరని అన్యాయం జరిగిందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీనాథ్ యాదవ్ విమర్శించారు. బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో దేశ ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ వాస్తవాలకు బహుదూరంగా మాట్లాడడం బాధాకర మన్నారు. నూతన ఐటీఐలు, ఐఐటీలు, మెడికల్ కళాశాలలు, ఐఐఎంలు ఏర్పాటు చేసినట్లు గొప్పలు చెప్పారు కానీ ఆయా కళాశాలల్లో మౌలిక వసతులు కొరత విద్యార్థులను తీవ్రంగా వేధిస్తోందన్నారు. దేశంలో విద్యా ప్రమాణాలు పెరగాలంటే బడ్జెట్‌లో కేటాయింపులు పెరగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నగర నాయకులు సంజయ్, విగ్నేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 9న జాతీయ లోక్ అదాలత్

కడప లీగల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కడప వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఈనెల 9వ తేదీ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి, సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫక్రుద్దీన్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 08562-258622 నంబరును సంప్రదించవచ్చన్నారు.

## ప్రారంభమైన శ్రీ దర్గా స్వామీజీ ఆరాధన మహోత్సవాలు

రామాపురం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



నీలకంఠారావుపేట సమీపంలో వెలసిన శ్రీ దర్బార్ సమర్థ సద్గురు దర్గా స్వామీజీ ఆరా ధన ఉత్స వాలు శుక్రవారం ప్రారం భ మయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 8 గంటలకు గంగ పూజ, కలశ స్థాపన, పుణ్య వాచనం, రుద్రాభిషేకం, మహా మంగళహారతి, సాయంత్రం గురుపూజ, విష్ణు సహస్ర నామార్చన, మంగళహారతి ఉంటుందన్నారు. 3వ తేదీ శనివారం ఉదయం 7 గంటలకు కలశ పూజ, సద్గురు పూజ మహా మంగళహారతి, ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని బెంగళూరు వేద పండితులచే పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులందరూ ఈ కార్యక్రమానికి హాజరై సమర్థ సద్గురు దర్గా స్వామీజీ ధర్గా మాతాజీ, వారి దివ్య సమాధులను సందర్శించి వారి ఆశీస్సు లు పొందారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం

కలికిరి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో శుక్రవారం స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ అధ్యక్షతన జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయ వంతమైంది. ఈ కార్యక్రమం కలికిరి మండలం ఇన్‌ఛార్జి ఎంపీడీవో పరశురాం పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఎంపీడీవో పరశురాం మాట్లాడుతూ రాష్ట్రంలో అనారోగ్యంతో ప్రజలు బాధపడకూడదని వారిని ఆరోగ్యవంతులుగా చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. మొదటి విడతలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అధిక సంఖ్యలో రోగులకు చికిత్సలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. 2వ విడతలో కూడా జబ్బులతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం నుంచి మెరుగైన వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిఎపారు. కార్యక్రమానికి పంచాయతీలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై చికిత్సలు చేయించుకొని ఉచితంగా మందులు పొందారు. కార్యక్రమంలో కలికిరి ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా.వై.పవన్‌కుమార్, కలికిరి మండలం కోఆర్డినేటర్ శంకర్, మేడికుర్తి వైద్యాధికారులు డా.చిన్నరెడ్డప్ప, డా.కావ్యగంధ, పీలేరు ఆసుపత్రి వైద్యు లు డా.జుబేద్, నాయకులు బాబురెడ్డి, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, పంచాయతీ వార్డుమెంబర్లు, హెల్త్ సూపర్‌వైజర్ హేమలత, ఏఎన్ఎంలు, సీహెచ్‌ఓ ఇందిరాదేవి, ఫార్మాసిస్ట్ భారతి ల్యాబ్‌టెక్నీషియన్ సందీప్, ఏఎన్ఎంలు రమాదేవి, జయంతి, ఎంఎల్‌హెచ్‌పీలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అదనపు ఎస్పీ (అడ్మిన్)గా బాధ్యతలు చేపట్టిన లోసారి సుధాకర్

కడప క్రైం, కార్పొరేషన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)గా లోసారి సుధాకర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్‌ను ఆయన మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. సుధాకర్ 1995 బ్యాచ్ ఎస్సైగా ఎంపికై జిల్లాలోని బ్రహ్మంగారి మఠం కమలాపురం, ముద్దనూరు, సి.కె.దిన్నె పీఎస్‌లలో విధులు నిర్వహించారు. సీఐగా పదోన్నతి పొందిన అనంతరం లక్కిరెడ్డిపల్లె మహిళా పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహించారు. డీఎస్పీగా ఎస్సీ, ఎస్టీ సెల్ ప్రొద్దుటూరు, ఏసీబీ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో పనిచేశారు. ప్రస్తుతం చిత్తూరు అదనపు ఎస్పీ(అడ్మిన్)గా పని చేస్తూ బదిలీపై జిల్లాకు వచ్చారు.

## తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు : డీఎస్పీ

కడప క్రైం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



దేశ రక్షణ శాఖకు సంబం ధించిన సామగ్రిని చెన్నైకి తరలి స్తున్న నేపథ్యంలో పోలీసు ఆర్మీకి చెందిన ఉన్నతాధికారులు, సిబ్బంది ఎస్కార్ట్‌గా విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో రూ.వేల కోట్లు నగదు తరలి స్తున్నారంటూ సోషల్ మీడియాలో దుష్ప్రచారం తగదని కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ పేర్కొన్నారు. దేశ రక్షణకు సంబంధిం చిన సామగ్రి తరలించే సమయంలో పక్కా ప్రణాళికతో భద్రతా ఏర్పాట్లు ఉంటాయని సామగ్రి వెళ్తున్న మార్గంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా చూడాలన్న జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు రక్షణ శాఖ విజ్ఞప్తి మేరకు ఆర్మీ అధికారుల ఎస్కార్ట్‌తో పాటు పోలీసు ఎస్కార్ట్ ఇవ్వడం జరిగిందన్నారు. సోషల్ మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేయాలి

రాయచోటి, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త :

అప్రెంటీస్ విధానాన్ని పునరుద్దరించకుండా రద్దు చేయాలని అపస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం. నరసింహులు పేర్కొన్నారు. శుక్ర వారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయం ముందు ఆపస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేసి వేడుకలను ఘనంగా జరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గ సమావేశంలో అప్రెంటీస్ విధానాన్ని తిరిగి పునరుద్దరించాలని నిర్ణయం తీసుకోవడం పట్ల ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని యదావిధిగా నూతన డిఎస్సీని ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి టి. మధుమతి, జిల్లా సహాధ్యక్షులు రామాంజనేయరెడ్డి, జిల్లా మహిళా కన్వీనర్ సుశీల, జిల్లా, ఉపాధ్యక్షులు నాగులయ్య, కవిత, జిల్లా కార్యదర్శి బాలాజీ, జిల్లా కార్యాలయ ప్రముఖులు రెడ్డిప్రసాద్, లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షులు రాజా, ప్రధాన కార్యదర్శి మనోహర్, అపస్ నాయకులు శ్రీనివాసులు గణేష్, శరణయ్య పాల్గొన్నారు.

## చాపాడు నూతన ఎంపీడీఓగా మహబూబ్

చాపాడు, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త



చాపాడు మండల నూతన ఎంపీడీఓగా మహబూబ్ బీ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల సంధర్భంగా నిర్వహించిన సాధారణ బదిలీ లలో భాగంగా చాపాడులో పనిచేస్తున్న శ్రీధర్ నాయుడు చిత్తూరు జిల్లాకు బదిలీపై వెళ్లి పోయారు. కలసపాడు నుండి మహబూబ్‌బి చాపాడు ఎంపీడీఓగా బదిలీపై వచ్చారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో సమస్యలు ఉంటే పంచాయతీ కార్యదర్శులు తమ దృష్టికి తేవాలని కోరారు.

## వల్లూరులో బిజెపి నాయకుల పర్యటన

కమలాపురం ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



ప్రతి ఇంటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు వల్లూరు మండలం వల్లూరు గ్రామంలో బీజేపీ నాయకులు పర్యటించటం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా బీజేపీ చేసిన అభివృద్ధి గురించి ఇంటింటికి వివరిస్తూ డబల్ ఇంజిన్ సర్కార్ అని, మళ్లీ మోదీ రావాలి అంటూ నినదిస్తూ పర్యటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కమలాపురం అసెంబ్లీ కన్వీనర్ గుత్తిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి. కో కన్వీనర్ భరత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాంప్రసాద్ రెడ్డి, చెన్నూర్ మండల అధ్యక్షులు భాస్కర్ ప్రతాప్ చింతకొమ్మదిన్నె మండల బీజేపీ నాయకులు, వల్లూరు బీజేపీ నాయకులు పాల్గొనటం జరిగింది

## ఇసుక అక్రమ రవాణాకి సహకరిస్తున్న తహసీల్దారును సస్పెండ్ చేయాలి

జమ్మలమడుగు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



అధికారం అడ్డంపెట్టుకొని వైసీపీ నాయకులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై ఇసుక అక్రమ రవాణాకు సహకరిస్తున్న జమ్మలమడుగు తహసీల్దారును తక్ష ణమే సస్పెండ్ చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ పెన్నానది పరివాహక ప్రాంతాల్లో ఇసుక అక్రమంగా తరలిస్తున్నా వారికి సహకరిస్తున్నారని తక్షణమే ఆయనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బబీజేపీ నాయకులు నాగస్వరం యువరాజు, షేక్ షరీఫ్, సునీల్ పాల్గొన్నారు.

## మీ సహకారం మరువరానిది

### – తహసీల్దార్ శ్రీనివాసులు

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



తంబళ్లపల్లె మండల రెవెన్యూ అధికారులు కార్యాలయ సిబ్బంది ఇచ్చిన సహ కారం మరువరానిదని తహసీల్దారు శ్రీనివాసులు ప్రశంసించారు. శుక్రవారం తహసీల్దారు శ్రీనివాసులు ఎన్నికల నిబంధనలలో భాగంగా అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దారును రెవెన్యూ సిబ్బంది దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో దశాబ్దాలుగా పరిష్కారం కాని భూ సమస్యలను పరిష్కరించడంతో పాటు భూరీసర్వే నిర్వహణలో తనదైన పాత్ర పోషించిన ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది కెవిన్, వీఆర్వో సంఘ అధ్యక్షుడు పూజారి వెంకటరమణ, మాధవరెడ్డి, రమణ, భరత్, శ్రీరాములు, మంజునాథ్, భద్రయ్య, వీఆర్ఏలు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో బాధ్యతగా మెలుగుతాం

### 32వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 32వ వార్డు ప్రజాప్రతినిధిగా ప్రజా సమస్యల పరిష్కారంలో బాధ్యతగా మెలుగు తామని కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గురువయ్య తోటలో ఆయన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా సీసీ రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పది రోజుల క్రితమే గురువయ్య తోటలోని రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించాల్సి ఉండగా తన వ్యక్తిగత కారణాలతో కొంత ఆలస్యం జరిగిందని అందుకు వార్డు ప్రజలకు క్షమా పణలు చెప్పారు. 32వ వార్డు ప్రజాప్రతినిధిగా ప్రజల సమస్యల పరిష్కా రంలో బాధ్యతగా ఉంటానని పేర్కొన్నారు. కొంతమంది రాజకీయ నాయకులలాగా ఏదో పార్టీకి ఎవరో పెట్టిన ఇంచార్జీని కాదని ప్రత్యర్థి నాయకులకు చురకలంటించారు. నిత్యం ప్రజలతో మమేకమై వార్డు ప్రజలకు మౌళిక వసతులు ఏర్పాటు చేయడమే తన లక్ష్యం అన్నారు. పది రోజులుగా ఊరు విడిచి వెల్లావని ప్రతిపక్ష నాయకుల విమర్శలు చేస్తున్నారని ఒక విలేకరి ప్రశ్నించగా ఆయన సమా ధానం ఇస్తూ టిడిపి మహిళా నేత మోసం చేసిందంటూ ద్వాక్రా మహిళలు టీడీపి ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి నివాసానికి వెలితే అక్కడ జరిగిన సంఘటనపై పోలీసులు 307 కేసు నమోదు చేశారన్నారు. ఆ కేసుకు తనకు సంబంధం లేదని బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించేందుకు వెల్లానని హైకోర్టు స్టే ఇచ్చిందని తెలిపారు. అందుకే పది రోజులపాటు స్థానికంగా లేనని తెలిపారు. ఈ లోగా ప్రతిపక్ష నాయకులు దుష్ప్రచారం చేయడంపై ఆయన మండిపడ్డారు.

## ఎమ్మెల్యే తన తల్లిపై చేసిన అనుచిత వ్యాఖ్యలు బాధాకరం

### టిడిపి ఇంచార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త




ప్రొద్దుటూరు నియోజికవర్గ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తన తల్లిపై చేసిన అనుచిత వ్యాఖ్యలు బాధ కలిగించాయని, ఎమ్మెల్యే రాజకీయాల కోసం తన తల్లిని వదలక దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని టిడిపి ఇంచార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు ఎమ్మెల్యే అవినీతిపై అసాంఘీక కార్యకలాపాలపై ప్రశ్నిస్తే తన తల్లిని రాజకీయాలలోకి లాగి చేసిన అనుచిత వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయని పేర్కొన్నారు. తల్లి, తండ్రి, గురువు దైవం అన్న సామెతను గుర్తుచేస్తూ మొదటగా ప్రేమించేది తల్లిని అని అలాంటి తల్లిపై ఎమ్మెల్యే వ్యాఖ్యలకు బాధను వ్యక్తం చేస్తూ ప్రొద్దు టూరు మహిళల తరపున ఎమ్మెల్యే తల్లికి క్షమాపనలు కోరుతున్నానన్నారు. అవినీతి చేయలేదని మాట్లాడే ఎమ్మెల్యే 150కోట్లు ఎలా సంపాదించారని ప్రశ్నిం చారు. ప్రొద్దుటూరులో జరుగుతున్న అసాంఘీక కార్య కలాపాలకు ఎమ్మెల్యే రాచమల్లుకు సంబంధం లేదా అని ప్రశ్నించారు. టిడిపి పట్టణ మాజీ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నియోజికవర్గంలో ఏం అభివృద్ధి చేపట్టావో స్పష్టం చేయాలని పేర్కొన్నారు. మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ జబీవుల్లా మాట్లాడుతూ నియోజికవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు ఒక్కటి కూడ పూర్తి చేయలేదని విమర్శించారు. రాజకీయాలలోకి కుటుంబసభ్యులను లాగడం సమంజసం కాదన్నారు.

## నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



నకిలీ అనుబంధ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న అన్నిక శ్రీని వాసులపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని రేపూరి సుబ్బరామయ్య, లక్ష్మమ్మ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వారు విలేకరు లతో మాట్లాడుతూ ఉక్కాయపల్లెలో సర్వే నంబరు 653లో తమకు 3 సెంట్లు స్థలం ఉందని తెలిపారు. అందులో బోధ కొట్టం నిర్మించుకొని ఉండేవారమని అయితే ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోవడంతో ఆ స్థలం ఖాళీగా ఉందన్నారు. 2019 లో ఆ స్థలం తమదేనని ఎండార్స్‌మెంట్ ఇవ్వడం జరిగింది. అన్నిక శ్రీని వాసులు తన బంధువు ఏఆర్ పోలీసు అండ చూసుకొని నకిలీ పత్రాలతో రిజి స్టరు చేయించుకొని ఇతరులకు విక్రయం చేయడం దారుణమన్నారు.

## ప్రజా సమస్యలపై ఏనాడూ ప్రశ్నించని ప్రతిపక్షం

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజికవర్గంలో ప్రజా సమస్యలపై ఏనాడు ప్రశ్నించని ప్రతి పక్షం తనపై అపద్ధాలతో వ్యక్తిగత విమర్శలు టిడిపి నాయకుల అజెండా అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక 32వ వార్డు గురువయ్య తోటలో పది లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక పక్క ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంటే ప్రతిపక్ష టీడీపీ వ్యక్తిగత విరమ్మలు అజెండాగా పనిచేస్తుందని విమర్శించారు. ప్రొద్దుటూరు నియోజికవర్గంలో ఏనాడు ప్రజా సమస్యలపై టిడిపి నాయకులు ప్రశ్నించిన పాపాన పోలేదన్నారు. ఎందుకంటే ప్రతిపక్ష నాయకులకు అభివృద్ధిపై మాట్లాడేది ఏమి లేకపోవడమే కారణం అన్నారు. అందుకే తన వ్యక్తిత్వాన్ని బలహీనపరిచే విధంగానిత్యం వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు అధ్యక్షతన సుమారు.120కోట్లతో మౌళిక వసతులు ఏర్పాటు చేశా మన్నారు. ప్రతిపక్ష టిడిపి పాలకమండలి ఆటకెక్కించిన అమృత్ పథకాన్ని పూర్తి చేసి రోజు త్రాగునీరు అందిస్తున్నామన్నారు. ఏ వార్డులో చూసిన సీసీ రోడ్లు కాలువల నిర్మాణం చేపట్టామన్నారు. ఎక్కడ సమస్య ఉన్న తమ దృష్టికి తెస్తే తక్షణ పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రతిపక్ష నాయకులు ఏదైన సమస్యలపై ప్రశ్నించాల్సింది పోయి వ్యక్తిగత విమర్శలకు దిగడం సమంజసం కాదన్నారు. ఇప్పటి నుండి ప్రతిపక్ష నాయకులు ఎవరు ఏమి మాట్లాడిన దానికి స్పష్టమైన సమాధానం ఇస్తానని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, శేఖర్, కమాల్‌బాష, వైసిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో అమర జవానుల సర్కిల్ ఏర్పాటు చేయాలి

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త



ప్రొద్దుటూరులో అమర జవాన్ సర్కిల్‌ను ఏర్పాటుచేయాలని ప్రొద్దుటూరు డివిజన్ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు నేట్ల బాల వీరారెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక కొర్రపాడు రోడ్డులోని టిఎస్ ఆర్ కళ్యాణ మండపంలో డివిజన్ మాజీ సైనికులు, వీర మహిళల జనరల్ బాడి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి విచ్చేశారు. ఆయనను సంఘం తరుపున ఘనంగా సన్మానించారు. అనంతరం బాల వీరారెడ్డి మాట్లాడుతూ మాజీ సైనిక సంఘానికి ఒక ఆఫీసు నిర్మించుకొనుటకు స్థలము, దేశ రక్షణ కోసం ఎండనక, వాననక, చలి అనక కుటుంబాలు పుట్టిన ఊరికి దూరంగా ఉంటూ, విధి నిర్వహణలో భాగంగా వీరమరణం పొందిన సైనికులను స్మరించుకొనుటకు ఒక అమర్ జవాన్ సర్కిల్ కావాలని కోరారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను అర్పించిన సైనికుల కోసం జమ్మలమడుగు నుండి మైదుకూరుకు పోయే బైపాస్ టివిఆర్ పెట్రోల్ బంకు వద్ద గల నాలుగు రోడ్ల సర్కిల్ నందు అమరవీరుల సార్మక సర్కిల్‌గా త్వరలో చేస్తానని, ఒక ఆఫీసు నిర్మించుకోవడానికి 10సెంట్లు స్థలాన్ని అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు పీరయ్య, సెక్రటరీ శంకం ెడ్డి, ట్రెజరర్ సాంబశివారెడ్డి, జాయింట్ సెక్రటరీ రమేష్‌బాబు, అడ్వైజర్స్ నెల్సన్, ఎల్లయ్య, సుబ్బారెడ్డి, దస్తగిరి, మోహన్, హుస్సేన్ వలీ పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు అభివృద్ధిపై ప్రజల ప్రశంస, ప్రతిపక్షాల విమర్శ

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజికవర్గంలో జరుగుతున్న అభివృద్ధి ప్రజా సంక్షేమంపై ప్రజలు ప్రశంసిస్తుంటే ప్రతిపక్షాలు మాత్రం విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఒకటవ వార్డులోని సచివాలయ ఆవరణంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 25లక్షలకు పెంచిన ఆరోగ్యశ్రీ కార్డు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజికవర్గంలో ప్రతిపక్ష టిడిపి నాయ కులు చేస్తున్న విమర్శలపై ఆయన ఘాటుగా స్పందించారు. ప్రొద్దుటూరులో ఎన్నడూ జరగని అభివృద్ధి నేడు జరుగుతుండటంతో జీర్ణించుకోలేని ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని పేర్కొన్నారు. పోరెడ్డి నర సింహారెడ్డి మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టా రన్నారు. అనంతరం 25లక్షలకు పెంచిన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డును లబ్ధిదారులకు పంపిణి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటి మెంబర్ కాకర్ల నాగేశారెడ్డి, కౌన్సిలర్ పందింటి సరోజమ్మ, మాజీ కౌన్సిలర్ శౌరి సుభాష్‌రెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షులు కామిశెట్టిబాబు, సునంద, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ కమిటి చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఏపీకి ప్రత్యేక హోదా కోసం కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో ధర్నా

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



ఏపీకి ప్రత్యేక హోదా కోసం ఢిల్లీలో ధర్నా నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి జకరయ్య తెలిపారు. శుక్రవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ 13 జిల్లాలతో ఏర్పడిన ఏపీని అన్ని విధాలా అభివృద్ధి చెందేలా మంచి ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏపీకి ప్రత్యేక హోదాతో పాటు కడప ఉక్కు ఫ్యాక్టరీ, విశాఖ రైల్వేజోన్, ఓడరేవు తదితర వాటిని మంజూరు చేయడమే కాకుండా ఇంకా విభజన హామీలన్ని ప్రకటిస్తూ అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రధాని రాజ్యసభలో చెప్పడమే కాకుండా కేంద్ర మంత్రివర్గ క్యాబినెట్ కూడా తీర్మానం చేసిందన్నారు. అయితే ప్రదాని హామీని క్యాబినెట్ తీర్మానాన్ని తరువాత కేంద్రం లో వచ్చిన బీజేపీ ప్రభుత్వం అన్నింటిని విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి అన్ని విభజన హామీలు నెరవేరాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. శనివారం ఢిల్లీలో వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టా రని ఢిల్లీ ప్రముఖులు కూడా పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఏ సత్తార్ పాల్గొన్నారు.

## నేషనల్ క్రికెట్‌కు కట్టా సుబ్బయ్య ఎంపిక

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:

ఈనెల 10 నుంచి 11 వరకు జాతీయ స్థాయిలో రాజస్థాన్‌లో జరగబోవు నేషనల్ డిజేబుల్ క్రికెట్‌కు లక్కిరెడ్డిపల్లెకు చెందిన దివ్యాంగుడు కట్టా సుబ్బయ్య ఎంపికైనట్లు ఇండియన్ కెప్టెన్ వసంతకుమార్ తెలిపినట్లు సుబ్బయ్య తెలిపారు. ఈ పోటీల్లో సుబ్బయ్య బౌలర్, బ్యాటర్‌గా ఎంపికయ్యారు. ఈ నెల 10, 11 తేదీల్లో రాజస్థాన్‌లో బోర్డు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న పోటీలలో పాల్గొంటారన్నారు.

## హరినారాయణ సేవలు ప్రశంసనీయం

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:

జలవనరుల శాఖ ముఖ్య ఇంజినీర్ కనక హరినారాయణరెడ్డి సేవలు ప్రశంస నీయమని జలవనరుల శాఖ నాణ్యత విభాగం రాయలసీమ ప్రాంత ముఖ్య ఇంజినీరు శ్రావన్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాధ్యతలు తీసుకున్న కొన్ని రోజుల్లోనే మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి హరినారాయణరెడ్డి అని కొనియాడారు. సమావేశంలో డీఈలు, ఈఈ లు, ఏఈలు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఢిల్లి జంతర్‌మంతర్ ధర్నాలో కాంగ్రెస్ నాయకులు



మదనపల్లె, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :

ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో శుక్రవారం జరిగిన ధర్నా కార్యక్రమంలో మదనపల్లె కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్ పాల్గొన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా నినాదంతో ఢిల్లీలోని ఆంధ్రాభవన్‌లో ఏపిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన కార్యక్రమంలో భాగంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా హామీ ఇవ్వడం జరిగిందన్నారు. తక్షణం రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించి విభజన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్ర విభజన హామీల్లో భాగంగా ప్రత్యేక హోదాను కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీని ఆదరించి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో అన్నమయ్యజిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు షేక్‌అల్లాభకష్, నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుల కుటుంబంలోనే ఉద్యోగం ఇవ్వాలి

### మున్సిపల్ కమిషనర్‌కు కార్మికులు విన్నపం

మదనపల్లె, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :



మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో మృతి చెందిన కార్మికుల ఉద్యోగం వారి కుటుంబీకులకే ఇవ్వాలని కమీషనర్ ప్రమీలకు కార్మిక యూనియన్ నాయకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వ్రి సురేష్‌కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటిలో అనేక సంవత్సరాలుగా అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికులు విపత్తులోనూ ప్రాణాలకు తెగించి పౌరసేవలు చేస్తున్నారన్నారు. ఇటీవల కార్మికులు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు తిరిగి పనులు అప్పగించాల్సిందిగా కోరారు. ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో జరిగినటువంటి కౌన్సిల్ తీర్మాణంలో కార్మికులు కోరిన కుటుంబసభ్యులు కాకుండా కొత్తవారికి పని కల్పించడం సరైంది కాదన్నారు. యూనియన్‌తో సంప్రదించకుండా ఇతరులకు పని కల్పించడం ఎంతవరకు సమంజసం అన్నారు. మున్సిపల్ అధికారులు, ఛైర్‌పర్సన్ స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి తిరుమలప్ప, ఉపాధ్యక్షులు వాసు, నాగరాజు, బాలక్రిష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యాగ్రహాన్ని జయప్రదం చేయండి

### వీసీకే రాష్ట్ర నేత పిటిఎం శివప్రసాద్

మదనపల్లె, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :

ప్రభుత్వం నాలుగన్నరేళ్లుగా పేద ప్రజలకు చేస్తున్న దగాపై ఆదివారం 4న పట్టణంలో చేపట్టే సత్యాగ్రహాన్ని విజయవంతం చేయాలని వీసీకే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ తెలిపారు. శుక్రవారం బాస్ కార్యాలయంలో ఆయన సామాజిక సత్యాగ్రహంపై పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగనేరేళ్ళు అవుతున్నా పెత్తందార్ల రాజ్యం నడుస్తోందని పేద మధ్యతరగతి వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. ప్రజాధనాన్ని, సహజ వనరులను ఈ ప్రభుత్వం లూటీ చేస్తోందన్నారు. పేద, మధ్య తరగతి వర్గాలకు ప్రయోజనం చేకూర్చే పథకాలను రద్దు చేసిందన్నారు. ప్రభుత్వంలో మధ్యతరగతి వర్గాలకు జరుగుతున్న అన్యాయంపై నిరసనలు వ్యక్తం చేయడానికే సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద సత్యాగ్రహం పేరుతో నిరసన దీక్ష చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ముత్యాలమోహన్, నాయకులు రవిశంకర్, రాయల్‌సూరి, గంగాదర్, తలారి క్రిష్ణ, రవి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నాటక మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

ములకలచెరువు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :

కర్నాటక మద్యం అమ్ముతున్న వ్యక్తిని ములకలచెరువు పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఎస్ఐ తిప్పేస్వామి, ఏఎస్ఐ నజీర్‌ల కథనం మేరకు బి.కొత్తకోట మండలం తుమ్మలగుట్ట గ్రామం, మల్లూరువాండ్లపల్లెకు చెందిన ఉత్తన్న కుమారుడు ఆకుల వెంకటరమణ(40), ములకలచెరువు మండలంలోని సెంట్రల్‌స్కూల్ సమీపంలో కర్నాటక మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బందితో కలసి దాడులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈదాడిలో వెంకటరమణ నుంచి 18 కర్నాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. అనంతరం నిందితునిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు.

## నేడు ఇన్‌చార్జ్ నిస్సార్ ఆధ్వర్యంలో వైసిపి కార్యకర్తల సమావేశం



రామసముద్రం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :

రామసముద్రం మండ లంలోని వైసిపి నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నేడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సా ర్‌అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వ హించనున్నట్లు తెలిపారు. మండల కార్యాలయంలో మండల వైసిపి నాయకులు, కార్యకర్తల ప్రత్యేక సమావేశం శుక్రవారం నిర్వహించి మండల వైసిపి నాయకులు తెలిపారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి పాల్గొం టారని కావున ప్రతి నాయకులు, కార్యకర్తలు విధిగా హాజరై సమావేశాన్ని విజ యంతం చేయాలని కోరారు. ఈ ప్రత్యేక సమావేశానికి కుసుమకుమారి, రామ చంద్రారెడ్డి, కేశవరెడ్డి, బిసి నాయకులు గెవెన్న, సుబ్బారెడ్డి, కన్వీనర్ నందరెడ్డి, రాధారెడ్డి, దొడ్డిపల్లె ఆనంద, రెడ్డివీరేగౌడు, అంబరీస్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ప్రజలకు ఓ వరంలాంటిది



కేవి.పల్లె, ఫిబ్రవరి 02 ప్రభాతవార్తః

మండలంలోని తీతవగుంటపల్లె నందు ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శి నాగభూషణం ఆధ్వర్యంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మఠంపల్లె, తీతవగుంటపల్లె సర్పంచిలు రాజన్న, వీర కుమార్, డాక్టర్లు హరీష్‌నాయక్, హరినాథరెడ్డిలతో పాటు ఏఎన్ఎంలు పాల్గొని సచివాలయం వద్ద ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకుని వారికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిని నట్‌వర్కు హాస్పిటల్స్‌కు రెఫర్ చేశారు.

## విశ్వం ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్

### కళాశాల ఛైర్మెన్ ఎం.ప్రభాకర్‌రెడ్డి



కురబలకోట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :

కురబలకోట మండలం అంగళ్ళు సమీపాన ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ స్టేటస్ గుర్తింపు పొందిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పదేళ్ళ పాటు ఈ అటానమస్ హోదా ఉంటుందని తెలిపారు. కళాశాలకు ఈ ఘనత సాధించిన సందర్భంగా అధ్యాపక సిబ్బందికి, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అటానమస్ హోదారావడం వల్ల విద్యార్థులకు ఎంఎల్‌సి కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు మెండుగా లభిస్తాయన్నారు. విశ్వం కళాశాల ఛైర్మెన్ ఎం.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సామర్థ్యం ఆదునిక మౌళిక వసతులు, అనుభవజ్ఞులైన అధ్యాపకుల కృషి వల్లే కళాశాలకు అటానమస్ హోదా వచ్చినట్లు తెలిపారు. ఈ హోదాతో సాంకేతిక మార్పులకు అనుగుణంగా పాఠ్యాంశాలు, కోర్సులను మార్చుకునే అవకాశం కలిగిందన్నారు. ఈ అటానమస్ ద్వారావిద్యార్థుల వ్యక్తిగతపై దృష్టి సారిచండంతో పాటు పారిశ్రామికంగా శిక్షన ఇచ్చేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

## టిడిపి హయాంలోనే బిసీలకు ప్రాధాన్యత

### మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్



ములకలచెరువు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :

తెలుగుదేశం హయాంలోనే బీసీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్ తెలిపారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు శుక్రవారం ములకలచెరువు మండల కేంద్రంలోని కేజీఎన్ కళ్యాణ మండపంలో బీసి జయహో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ములకలచెరువు మండల కేంద్రలోని మూడురోడ్ల కూడలి నుండి జాతీయరహదారిపై తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు డప్పు వాయిద్యాలత భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన జయహో బిసి కార్యక్రమంలో శంకర్‌యాదవ్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో బిసి కులాలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని, ఒక్క బీసి కార్పొరేషన్‌కి కూడా ఒకపైసా డబ్బు విడుదల చేసింది లేదని తెలిపారు. అనేక మంది బిసిలపై దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. బీసీ కులాలకు చెందిన 14లక్షల ఎకరాలు, అసైన్డ్‌మెంటు భూములను వైకాపా నాయకులు కబ్జా చేసినట్లు తెలిపారు. బీసి సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్ళించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలగిరి సిద్దప్ప, కోఆర్డినేటర్ కుడుం శ్రీనివాసులు, రాష్ట్ర వడ్డెర సాధికర సభ్యులు వల్లపు నాగార్జున, రాష్ట్ర బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్‌బాబు, వల్లిగట్ల వెంకటరమణ, శంకరప్ప, యాదవ్ బిసిసెల్ ఉపాధ్యక్షులు నాగరాజు, కురబ సాధికార కన్వీనర్ జనార్థన్, మోడల్ సిద్దప్ప, పార్లమెంటు బిసిసెల్ ప్రధాన కార్యదర్శి రెడ్డయ్య, రాజంపేట బిసిసెల్ ఉపాధ్యక్షుడు సురేంద్రయాదవ్, బంగారు వెంకటరమణ, నాగరాజు, శ్రీనాథ్‌రెడ్డి, రాజంపేట తెలుగుయువత ఉపాధ్యక్షులు సుదర్శన్,, కేశవులు, సుధార్‌నాయుడు, నాగమల్లప్ప, నారాయణ, కాల మహేస్, కట్ట హరినాథ్ పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళానికి కదలిరండి

### ఎన్‌ఆర్‌ఐ కొండానరేంద్ర

ములకలచెరువు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :

తంబళ్లపల్లె నియోజకవర్గం బి.కొత్తకోట కొండా నరేంద్ర ఎస్టేట్లో ఈనెల 4న జరిగే ఆత్మీయ సమ్మేళానికి టిడిపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా జన తరంగమైన తరలిరావాలని ఎన్నారై కొండా నరేంద్ర పిలుపునిచ్చారు. గతనెలలో పిటిఎం మండలం మదుమూరు కొండా నరేంద్ర వ్యవసాయ క్షేత్రంలో ఆయన నిర్వహించిన రైతు అవగాహన సదస్సుకు స్వచ్ఛందంగా వేలాది మంది తరలివచ్చి విజయవంతం చేసిన విషయం తెలిసిందే. ఈ కోవలోనే ఈనెల 4న జరిగే తన ఎస్టేట్‌లో టిడిపి, జనసేన పార్టీల కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించి ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళానికి భారీగా వచ్చి విజయవంతం చేయాలని తెలిపారు.

## డిఎస్‌సి నోటిఫికేషన్‌పై చెవిలో పూలతో టిఎన్ఎస్ఎఫ్ నిరసన



రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే ముందు యువతను మోసం చేసేందుకే జగన్ సర్కార్ డిఎస్‌సి నోటిఫికేషన్ ప్రకటించిందని టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు పోలి శివకుమార్ ధ్వజమెత్తారు. శుక్రవారం రాజంపేటలో టిఎన్ఎస్ఎఫ్ నేతలు చెవిలో పూలతో సిఎం ప్రకటనపై హేళన చేస్తూ నిరసన వ్యక్తం చేస్తూ నాలుగన్నర సంవత్సరం పాటు ఉపాధ్యాయుల భర్తీని పట్టించుకోకుండా ఎన్నికల సమయంలో మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ ప్రకటన వెనుక ఓటమి భయంతో చేసిందేనని విమర్శించారు. విద్యారంగాన్ని జగన్ ప్రభుత్వం నాశనం చేసిందనా న్నరు. ప్రధానంగా టీచర్ల భర్తీ లేకపోవడంతో ప్రాథమిక విద్యారంగం సర్వనాశనమైందన్నారు. తెలుగుయువత పార్లమెంట్ అధికార ప్రతినిధి జగదాబి పాందురాజు మాట్లాడుతూ నిరుద్యోగులను దృష్టి మళ్లించేందుకే షేక్ డిఎస్‌సి నోటిఫికేషన్ ప్రకటించారని ధ్వజమెత్తారు. చంద్రబాబుతోనే ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత పట్టణ అధ్యక్షులు సొహైల్, ఆర్గనైజింగ్ సెక్రటరి షేక్ షఫివుల్లా, హరిక్రిష్ణ, రాజశేఖర్, ఆది, లక్ష్మణ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5వ తేదిన తల నీలాల వేలంపాట

బద్వేలు రూరల్ ,ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త ):



బద్వేలు మండల పరిధిలోని లంకమలలో వెలసిన శ్రీ రామలింగేశ్వర దేవస్థానం, గోపవరం మండలం ఓబుళం గ్రామం మల్లెంకొండలో వెలసిన శ్రీమల్లెంకొండేశ్వరస్వామి దేవస్థానం నందు మహాశివరాత్రిని పురస్కరించుకుని తల నీలాలకు సంబంధించి ఈ నెల 5వ తేది సోమవారం వేలంపాటను నిర్వహించనన్నట్లు దేవాదాయశాఖ ఈవో సి.శివయ్య శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. పట్టణంలోని నెల్లూరురోడ్డు శ్రీదేవి, భూదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం 10 గంటలకు మల్లెం కొండేశ్వరస్వామి తల నీలాల వేలంపాట, అదే రోజు సాయంత్రం 3 గంటలకు లంకమలేశ్వర స్వామి దేవస్థానం వేలంపాట నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వేలంపాటలో తలనీలాలు పోగుచేసుకునేహక్కుదారులు మార్చి 7వ తేదిలోపల రూ.25వేలను, టెంకాయల విక్రయించుకునేవారు రూ.10వేలు మార్చి 9వ తేదిలోపు డిపాజిట్ చెల్లించాలన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలకు 9581801858 నంబరును సంప్రదించాలన్నారు.

## మహిళాభివృద్దే మోడీ కల



ఖాజీపేట, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ప్రధాని మోడీ పీఎం విశ్వకర్మ పథకాన్ని తీసుకొచ్చారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీ దేవి అన్నారు.చేతి వృత్తుల వారికోసం ప్రధాని ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని ఆమె అన్నారు శుక్రవారం ఖాజీపేటలోని ఆర్ఇఎస్ జూనియర్ కళాశాలలో హైదరాబాదు చెందిన శ్రీ టెక్నాలజీస్ సంస్థ పీఎం విశ్వకర్మ పథకం కింద ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకున్న మహిళలకు శిక్షణ తరగతులు నిర్వహించింది. వారం రోజులపాటు జరగనున్న శిక్షణ అనంతరం మహిళలకు సర్టిఫికెట్లతో పాటు టూల్ కిట్లు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.శిక్షణ తీసుకున్న మహిళలు టూల్ కిట్టు పొందవచ్చు అని తెలిపారు.శిక్షణ అనంతరం టూల్ కిట్టు పొందిన మహిళలు అర్హతను బట్టి బ్యాంకు ద్వారా లోను పొందే అవకాశం ఉందన్నారు.శిక్షణ కాలంలో మహిళలకు 500 రూపాయలు రోజువారి వేతనం చెల్లిస్తామని అన్నారు.కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ యాదవ్,రైల్వే బోర్డు నెంబర్ కృష్ణారెడ్డి,సంస్థ నిర్వాహకులు, మహిళలు పాల్గొన్నారు.

## తహశీల్దార్ ఉదయ భారతికి ఘనంగా సత్కారం



ఖాజీపేట,ఫిబ్రవరి 02,ప్రభాతవార్త:

ఖాజీపేట తహశీల్దార్‌గా విధులు సిర్వహిస్తున్న ఉదయ భారతి జరగబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల కమిషనర్ రాష్ట్రవ్యాప్తంగా బదలీలను చేపట్టారు. అందులో భాగంగా ఖాజీపేట తాహశీల్దార్ ఉదయ భారతి ని తిరుపతి జిల్లాకు బదిలీ చేయడం జరిగింది.శుక్రవారం రెవెన్యూ సిబ్బంది తహశీల్దార్ ఉదయ భారతి నీ ఘనంగా సన్మానించి వీడ్కోలు చప్పడం జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ పెనుగొండ రవి మాట్లాడుతూ గత ఏడు నెలల నుంచి ఖాజీపేటలో తహశీల్దార్‌గా పనిచేస్తూ అందరితో కలిసిమెలిసి పనిచేసిందని ఆయన కొనియాడారు. వీఆర్వో సిరివెళ్ల శివకుమార్ మాట్లాడుతూ ఉద్యోగస్తులు ప్రతి ఒక్కరూ బదిలీపై వెళ్లడం తప్పదని రెవెన్యూ సిబ్బంది తరపున అభినందనలు తెలుపుతున్నమన్నారు. అనంతరం మండల వీఆర్వోలు, వీర్ఏలు,రెవెన్యూ సిబ్బంది తహశీల్దార్ ఉదయభారతి నీ శాల్వాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా తహశీల్దార్ ఉదయభారతి మాట్లాడుతూ ఏడు నెలలు ఇక్కడ పని చేసినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని మండలంలోని రైతులు,ప్రజలు,అధికారులు,పాత్రికేయులు అందరూ తనకు సహకరించారని అందరికీ కృతజ్ఞతలు తెలుసుకుంటున్నాని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్, వీఆర్వోలు, వీఆర్ఏలు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ

మైదుకూరు పిబ్రవరి 2, ప్రభాత వార్త :



మైదుకూరు ఆర్టీసి బస్టాండు ఆవరణంలోని మహాత్మాగాంధీ నిరాశ్రయుల వసతి గృహంలో ఉండే పేదలకు శుక్రవారం ఖాజీపేట మండలం, బి.కొత్తపల్లె గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేరు ఇంజనీరు గోసుల విజయ రాఘవ రెడ్డి ఆర్థిక సహాకారంతో 20మందికి దుప్పట్లు పంపిణీ చేశారు.వీటిని విజయరాఘవరెడ్డి, తండ్రి భాష్కర్‌రెడ్డి,పెద్దనాన్న వీరరాఘవరెడ్డి, శుక్రవారం నిరాశ్రయుల వసతీ గృహంనకు వచ్చు పేదలకు దుప్పట్లు పంపిణీ చెశారు.ఈ కార్యక్రమంలో హెడ్స్ అధ్యక్షులు పెరుగు క్రిష్ణయ్య యాదవ్,షెల్టర్ మేనెజరు వెంకటశివయ్య,వీర రాఘవరెడ్డి పాల్గోన్నారు.

## ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

### ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమతతేజ

పీలేరు, ఫిబ్రవరి 02 ప్రభాతవార్తః

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా,విభజన హామీల సాదనకై నేడు ఢిల్లీలో దీక్ష చేస్తున్నటువంటి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి మద్దతుగా, ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్రమరియు రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేకంగా పీలేరు అంబేద్కర్ కూడలి నందు నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమతతేజ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్‌కు ఐదు సంవత్సరాలు ప్రత్యేక హోదా అలాగే వెనుకబడిన ప్రాంతమైనటువంటి ఉత్తరాంధ్ర , రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించడం జరిగింది. ఆసందర్భంలో మేము అధికారంలోకి వస్తే ఐదు సంవత్సరాలు కాదు పది సంవత్సరాలు ప్రత్యేక హోదా, ఆంధ్రప్రదేశ్‌కి ఇస్తామని బీజేపీ నాయకులు పార్లమెంటు సాక్షిగా చెప్పడం జరిగింది. అలాగే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుపతి వెంకటేశ్వరస్వామి సాక్షిగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చేవరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా అనే అంశాన్ని ఉద్యమాల ద్వారా సజీవంగా ఉంచింది. కాంగ్రెస్ పార్టీ అని తెలియజేశారు. ప్రత్యేక హోదాపై పోరాడడంలో ఆంధ్రప్రదేశ్‌లోని అధికారపార్టీ వైఎస్సార్ సీపీ, విపక్ష తెదేపా రెండు కూడా విఫలమైయ్యాయని ఎద్దేవా చేశారు. వైసీపీ అధికారంలోకి రాకముందు 25 మంది ఎంపీలు ఇవ్వండి, ప్రత్యేక హోదా నేను తెస్తానని ఆనాటి ప్రతిపక్ష నేత ప్రస్తుతం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది కానీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రత్యేక హోదా మాట ఇంతవరకు ఎత్తకుండా బీజేపీపై ఎటువంటి ఒత్తిడి తీసుకురావడం లేదు. కావున ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాతో పాటు విభజన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండు చేశారు.కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు సాయిసంపత్, మండల అధ్యక్షులు శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎపిఐఐసి డైరెక్టర్‌గా మందరం వేణు

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలశాఖ మౌళిక సదుపాయాల సంస్థ రాష్ట్ర డైరెక్టర్‌గా రాజంపేట మండలం మందరంకు చెందిన వైసిపి రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరి తంబెళ్ల వేణుగోపాల్‌రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రెండేళ్ల పాటు వేణుగోపాల్‌రెడ్డి ఈ పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో ప్రభుత్వ సెక్రటరి యువరాజ్ పేర్కొన్నారు. ఎపిఐఐసి డైరెక్టర్ పదవికి తమను ఎంపిక చేసినందుకు వేణుగోపాల్‌రెడ్డి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, ఎంపి మిథున్‌రెడ్డికి జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాధ్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

## రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ప్రజలపై భారం మోపిన జగన్ ప్రభుత్వం

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:



రాష్ట్రాన్ని అప్పుల పాటు చేసి ప్రజలపై పెనుభారం మోపిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కిందని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ప్రొద్దుటూరు మండలం దొరసానిపల్లె గ్రామంలో నిర్వహించిన బాబు ష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, తేదేపా కడప పార్లమెంట్ సెక్రటరీ సిద్దారెడ్డి నాగమునిరెడ్డి, తేదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పాతకోట భాస్కర్‌రెడ్డి, స్థానిక నాయకులు మాడెం సుధాకర్ రెడ్డి, నరాల భాస్కర్‌రెడ్డి, రమణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, రజక సంఘం నాయకుడు చంద్రాయుడు, లిఖిత్ కుమార్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, లక్ష్మి నారాయణరెడ్డి, నరసింహారెడ్డి, అరవ రాజా, అరవ రమేష్, చిమ్మని కృష్ణ, సురేష్‌రెడ్డి, బోనం గురివిరెడ్డి, సుధాకర్, సింగరయ్య, శివ, చంటి, నాగరాజు, శేఖర్, వెంకటసుబ్బయ్య, వెంకటేష్, సుందర్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు ప్రత్యేక శిబిరం



చిన్నమండెం, ఫిబ్రవరి 2(ప్రభాతవార్త):

స్థానిక ఆదర్శ పాఠశాలలో శుక్రవారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రెండవ రోజూ ప్రత్యేక శిబిరంలో నిరుద్యోగ యువతపై సర్వే నిర్వహించారు. భారతదేశ సుస్థిరాభివృద్ధికి నేటి యువత పాత్ర కీలకమని బాధ్య ప్రిన్సిపల్ నరసింహులు పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా అధికార విద్య లేని నిరుద్యోగ యువత బెస్తపల్లెలో ప్రతి ఇంటి నందు గ్రామస్తులను అడిగి ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సర్వే నిర్వహించారు. అటువంటి నిరుద్యోగ యువతను గుర్తించి వారి వివరాలను పై అధికారులకు అందజేయడంలో తమ వలంటీర్లు ప్రత్యేక శ్రద్ధ కనపరిచారని ఎన్ఎస్ఎస్ పీఓ నవీన్‌కుమార్ తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ లోకనాధరెడ్డి, గ్రామ పెద్దలు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ వసతిగృహం తనిఖీ

గాలివీడు, ఫిబ్రవరి 2(ప్రభాతవార్త):



మండలంలోని నూలివీడు, గాలివీడు సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహాన్ని శుక్రవారం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జాకీర్‌హుస్సేన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరుపట్టిక, మెనూ ప్రకారంగా భోజనాలు అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. త్వరలో జరగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం హాస్టల్ పరిసరాలను, మరుగుదొడ్లు, వసతిగృహాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు రవీంద్రనాయక్, రవిబాబు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంఘమిత్ర సొసైటీ సేవలు శ్లాఘనీయం : ఎంపీపీ

వీరబల్లి, పిబ్రవరి02,ప్రభాత వార్త :

బద్వేలు ప్రాంతంలో సేవలందిస్తున్న సంఘమిత్ర సొసైటీ సేవలు శ్లాఘనీయమని వీరబల్లి ఎంపీపీ గాలివీటి. రాజేంద్రనాథ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన బద్వేలులోని సంఘమిత్ర చిల్డ్రన్ హెల్త్ కేర్ అండ్ ఎడ్యుకేషనల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు సజ్జల పెంచలయ్య సేవలను ప్రశంశించారు. అనాధ పిల్లలకు, ఒంటరి మహిళలకు వారు జీవితంలో ఎదగడానికి తమ కాళ్లపై తాము నిలబడడానికి స్వయం ఉపాధి పథకాలతో శిక్షణ ఇచ్చి ప్రోత్సహించడం ప్రాణాంతక ఆరోగ్య సమస్యలున్న వ్యక్తులకు సరైన వైద్య సూవలందించి ఆరోగ్య వంతులను చేయడం లాంటి కార్యక్రమాలు చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతలో బాగంగా తోటి మానవులకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంమలో సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## కలకడ సీఐగా శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరణ

కలకడ, ఫిబ్రవరి 02 ప్రభాతవార్తః

కలకడ సీఐగా శ్రీనివాసులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం జిల్లా తాడిపత్రి సర్కిల్ పెద్దవడుగు పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తూ పదోన్నతి పొంది సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ నాగేంద్ర అన్నమయ్య జిల్లా రాయచోటిలో దిశా పోలీసు స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈసందర్భంగా నూతన సీఐ మాట్లాడుతూ శాంతిభద్రతలు , ట్రాఫిక్ నియంత్రణపై దష్టి సారిస్తామని తెలిపారు.

## బీసీ భవన్‌కు స్థలం కేటాయించాలంటూ కలెక్టర్‌కు వినతి

బద్వేలు రూరల్ ,ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త ):



బద్వేలు పట్టణంలో బీసీ భవన్‌కు ప్రభుత్వం స్థలం కేటాయించాలని కడప కలెక్టర్ విజయరామరాజుకు బీసీసంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి బాబు, బోయ సంక్షేమ సంఘంరాష్ట్ర అధ్యక్షులు బి. శ్రీనివాసులు వినతిపత్రం అందజేశారు. జనాభాలో 50 శాతం ఉన్న బీసీలు 139 వెనుకబడిన కులాల వారిని సమావేశముల ద్వారా చైతన్యం పరిచి అభివృద్ధి చేయుటకు ఐకమత్య మరిచినట్లు తెలిపారు. పట్టణంలో ఈ భవనానికి 2 ఎకరాలు స్థలం కేటాయించేందుకు సహకరించలని కోరారు.

## ధ్రితి హాస్పిటల్ నందు ఉచిత వైద్య శిబిరం



ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:

ధ్రితి హాస్పిటల్‌లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరంను ఆర్టీసి సిబ్బంది కార్మికులకు, ఉద్యోగులకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. క్యాంపు నందు సుమారు 100మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంపు నందు ప్రముఖ ఇంటర్ వెన్షనల్ కారిడియాలజిస్ట్ డాక్టర్ వెంకట చెంచయ్య, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ అనూష వల్లంకొండు పాల్గొన్నారు. ఉద్యోగ కార్మికులకు, సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు తెలియజేసి వారికి మందులు ఇచ్చారు.

## విద్యార్థులు ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధిస్తారు

బ్రహ్మంగారిమఠం ,ఫిబ్రవరి 2(ప్రభాతవార్త ):



మండల కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ వసతిగృహంలో శుక్రవారం హాస్టల్ నందు 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థినిలకు ప్రేరణా శిక్షణా తరగతులను వార్డన్ మునెయ్య, నరసింహారెడ్డి, బాలుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటిడైరెక్టర్ సరస్వతి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి విజయం సాధిస్తారన్నారు. అలాగే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఎలాంటి ఒత్తిడులకు లోను కావద్దని, పరీక్షలు రాయాలని ఏ వస్తువునైనా ఎవరైనా దొంగలించవచ్చుగాని, చదువును మాత్రం దొంగిలించేరని,మంచి చదువులు చదువుకుని దేశానికి, రాష్ట్రానికి, స్వంత ఊరికి మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ వీరనారాయణరెడ్డి హాజరై ఒకప్పుడు వసతిగృహాలలో తినేందుకు తిండిగాని, ఉండేందుకు సరైన వసతులు ఉండేవి కావని, ఇప్పుడు వసతిగృహాలలో ఆహ్లాదకరమైన వాతావరణం, మంచి బోజనం, పుస్తకాలు ఇవ్వని ఉన్నాయి కాబట్టి మంచి బాగా చదివి జిల్లాకు ఫస్ట్ర్యాంకు తేవాలని విద్యార్థులకు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డన్లు అయిన విజయమ్మ, మాజీ ఎంపీటీసీ గాజుల రామయ్య, వైసీపీ నాయకులు పాలరామిరెడ్డితో పాటు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## షర్మిల రాకతో కాంగ్రెస్‌లో నూతనోత్సాహం

### మాజీ ఎమ్మెల్యే కమలమ్మ

పోరుమామిళ్ళ,ఫిబ్రవరి 02,ప్రభాతవార్త:



షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం వచ్చిందన్నారు. కాంగ్రెస్‌లోకి పాత నాయకులంతా తిరిగి వస్తున్నారనీ, షర్మిల నాయకత్వాన్ని అందరూ బలపరుస్తున్నారని ఆమె వల్ల రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందన్నారు. ఆమె నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పోరుమామిళ్ళ పట్టణంలోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కమలమ్మ మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారతన్యాయ జోడో యాత్ర చేస్తుండగా బిజెపి దాని అనుబంధ పార్టీలు దాడి చేయడం నీచమైన చర్య అని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే సి.ఎం కమలమ్మ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ దేశ స్వాతంత్రం కోసం అనేక పోరాటం చేసిందన్నారు. ఆ పోరాటాల ఫలితమే దేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ దేశం కోసం ఎంతకాలం సేవ చేసి ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ దేశం కోసం తమ ప్రాణాలు సైతం లెక్క చేయక పనిచేశారన్నారు. అలాంటి కుటుంబంలో పుట్టిన రాహుల్ గాంధీ దేశం కోసం పార్టీ కోసం ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు.ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్య క్షులుగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల పగ్గాలు చేపట్టినప్పటి నుండి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. 2024లో జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటి చేయడానికి కాంగ్రెస్ ఆఫీసులో తన బయోడేటాతో కూడిన అప్లికేషన్ ఇచ్చామన్నారు. తాను 2009లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరి బద్వేల్ ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గానికి సేవలు అందించామన్నారు. అనంతరం 2014-2019లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తామని పార్టీ అధిష్టానానికి అప్లికేషన్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి ఎవరొచ్చిన ఆహ్వానిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కమల ప్రభాస్ కాంగ్రెస్ నాయకులు సుధీర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## తిరుమలకు కూరగాయల వితరణ బేష్

### నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్అహ్మద్

మదనపల్లె, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :



తిరుమల దేవస్థానానికి కులమతాలకు అతీతంగా కూరగాయల వితరణ చేయడం భేష్ అంటూ వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్అహ్మద్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని వారపుసంతలో కూరగాయలు దుకాణం నిర్వహిస్తున్న దాదాఫీ ర్ కూరగాయలను తిరుమలకు ప్రత్యేక వాహనంలో పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ గత కొన్నేళ్ళుగా భక్తిభావంతో తిరుమల నిత్యన్నదానానికి కూరగాయలను ఉచితంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. ముస్లిం మతానికి చెందిన దాదాఫీర్ తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి మీద ఉన్న భక్తిభావంతో కొన్నేళ్ళుగా సొంత నిధులతో కూరగా యలను సేకరించి ఉచితంగా తిరుమల నిత్యన్నదానానికి పంపడం సంతోషకర మన్నారు. కూరగాయలకు ధరలు ఉన్నా ఆయన కొనుగోలు చేసి పంపడం పట్ల భక్తిభావాన్ని చాటుకొంటున్నారన్నారు. కార్యక్రమంలో మున్సి పల్ ఛైర్‌పర్స న్ మ నూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, సర్పంచ్ పసుపులేటి చలపతి, కౌన్సి లర్లు ఆర్‌వి.శివారెడ్డి, ఎస్‌వి.రమణ, మురళీనాథ్, గిరిజాసాయిశేఖర్‌రెడ్డి, నాయకులు పునిత్, అరికల జయరామిరెడ్డి, బండి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:



మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గ్రామాల్లో పర్యటించి చట్టవ్యతిరేక కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎక్కడా ఎటువంటి సమస్యలు లేకుండా పరిష్కార మార్గాలు చూపుతున్నామని ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన తమ సిబ్బందితో అన్ని గ్రామాల్లో పర్యటించి అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

బద్వేలు ,ఫిబ్రవరి 2(ప్రభాతవార్త ):



భూమిమీద చెట్లు లేకపోతే జీవరాశుల ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందని పర్యావరణ సమతుల్యాలు దెబ్బతింటాయని బిజీవేముల వీరారెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బారెడ్డి, చెన్నకేశంపల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాకాంత్‌లు అన్నారు. వీరారెడ్డి డిగ్రీకళాశాల జాతీయ సేవా పథకం-1 వ యూనిట్ తరపున దత్తత గ్రామమైన చెన్నకేశంపల్లెలో యూనిట్ సమన్వయకర్త డాక్టర్ దొరస్వామి నాయక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్లు లేకపోతే మానవాళి మనుగడకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి ద్వారా వచ్చే ఆక్సిజన్‌ను ఉపయోగించుకుని పర్యావరణ పరిక్షణకు దోహదపడాలన్నారు. చెట్లు మనిషికి జీవనాధారం అని తమవంతు బాధ్యత మొక్కలు నాటాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో గ్రామంలోని వాలంటీర్లు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీనివాసులు, ఈశ్వరయ్య, రత్నమయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయం,హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఖాజీపేట,ఫిబ్రవరి 02,ప్రభాతవార్త:



మండలంలో కేంద్రంలో శుక్రవారం నాడు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఏపీఐఐసీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి, ఎంపీపీ అబూబాకర్ సిద్దిఖ్‌లతో కలిసి కూనవారిపల్లె గ్రామంలో నూతన సచివాలయాన్ని, వైయస్సార్ హెల్త్ క్లినిక్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ ప్రజల చెంతకే ప్రజాపాలనని చేర్చే రెండు గ్రామ సచివాలయాలని,ప్రజల ఆరోగ్యరక్షణకి ప్రజల ముంగిటికే వచ్చి వైద్యాన్ని అందించే వైయస్సార్ హెల్త్ క్లినిక్ లని ఒకేరోజు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కూనవారిపల్లె సర్పంచ్ సుబ్బారెడ్డి, వైయస్సార్ పార్టీ మండల నాయకులు ఇరగంరెడ్డి నాగేశ్వరరెడ్డి,ఆంజనేయ కొట్టాలు సర్పంచ్ పెద్దిరెడ్డి,వైకాపా కార్యకర్తలు,స్థానికులు పాల్గొన్నారు.

## తాగునీటీ పై సమీక్షా సమావేశం



మైదుకూరు పిబ్రవరి 2, ప్రభాత వార్త :

మైదుకూరు మునిసిపాలిటిలో తాగునీటి పై మునిసిపల్ కార్యలయంలో చైర్మెన్ మాచునూరు చంద్ర ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో మైదుకూరులో తాగునీటికి ఇబ్బందులు కలుగ కుండా మునిసిపాలిటీ అధికారులు, పంపు ఆపరేటర్లతో వార్డుల వారీగా తాగునీటిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.తాగునీటి సమస్య ఉన్న వార్డులలో సత్వరమే పరిష్కార చర్యలు చేపట్టెలా అధికారులను,పంపు ఆపరేటర్లను ఆదేశించారు.నీటి సమస్య ఉన్న బోర్లల్లో సత్వరమే పైపులు దింపాలని.అడ్డంకులు ఉన్నచోట తోలగించి, కొత్తబోర్లు వేసెలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పంపు ఆపరేటర్లు పని పట్ల అలసత్వం వహించకుండా నిరంతరం పర్యవేక్షణ చేసి నీటి సమస్య రాకుండా చూడాలని చూచించారు.ఎక్కడ సమస్య ఉన్నా మునిసిపాలిటీ అధికారుల దృష్టికి లేదా చైర్మెన్ దృష్టికి తీసుకురావాలని ఆపరెటర్లకు తెలిపారు. మా దృష్టికి వచ్చిన సమస్యను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. వస్తున్నది ఎండకాలం కాబట్టి ప్రజలకు నీటి సమస్య రాకుండా అందరం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుగంగ అధికారులు,మునిసిపాలిటీ అధికారులు. పంపు ఆపరేటర్లు పాల్గొన్నారు.

## అర్బన్ ఎస్ఐగా లోకేష్

రాయచోటి, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త :



రాయచోటి అర్బన్ ఎస్ఐగా బి. లోకేష్ బాధ్యతలు చేపట్టారు. ఈయన కెవిపల్లి నుంచి బదిలీలో భాగంగా రాయచోటికి వచ్చారు. గతంలో ఈయన కెవిపల్లి, మదనపల్లి వన్‌టౌన్ పలు పోలీసు స్టేషన్లలో పని చేసి మంచి గుర్తింపు తెచ్చుకొన్నారు. ప్రస్తుతం బదిలీపై రాయచోటి అర్బన్ ఎస్ఐగా బాధ్యతలు తీసుకొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పని చేయండి

### జనసేన టిడిపి సమన్వయ కర్త అధికారి దినేష్

వీరబల్లి, పిబ్రవరి02,ప్రభాత వార్త :

జనసేన టిడిపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎక్కడా జనసేన టిడిపి నాయకులు, కార్యర్తలు కలిసి కట్టుగా పని చేసి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని రాజంపేట జనసేన,టిడిపి సమన్వయ కర్త అధికారి దినేష్ అన్నారు. గురువారం ఆయన రాజంపేట ఎంపీ అభ్యర్థిగా టికెట్ దక్కించుకున్న సుగవాసి బాలసుబ్రమణ్యంను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన పార్టీ అదేశానుశారం అందరూ కలిసి కట్టుగా పని చేసి అభ్యర్థులను గెలిపించుకోవాలని తెలిపారు. అనంతరం వీరబల్లి మండలంలోని జనసేన కార్యాలయంలో పార్టీ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి తట్టాబుట్టా సర్దుకొని దిగిపోవడానికి సమయం ఆసన్నమైదని తెలిపారు. ముఖ్యంగా వైసిపి నాయకులను ఇంటికి సాగనంపడానికి ఇదే మంతి తరుణం అన్నారు. అసమర్థ రాక్షస పాలనతో ముఖ్యమంత్రి జగన్ ను గద్దె దించడానికి ఇదే సరైన సమయం అని తెలిపారు. జనం మెచ్చే జనం కోరే జనసేన టిడిపి పార్టీ అభ్యర్థులు అధికారంలోనికి రావడానికి ప్రజలు తహ తహ లాడుతున్నారని అన్నారు. గెలుపే లక్ష్యంగా పని చేసి వైసిపి ని ఇంటికి సాగనంపాలని తెలిపారు. ఈ కార్యక్రమమంలో మండల జనసేన నాయకుడు గుగ్గిళ్ల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు 3 చక్రాల సైకిళ్లు పంపిణీ చేసిన అమర్‌నాథ్‌రెడ్డి

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :



ఆకేపాటి ఫౌండేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాధ్‌రెడ్డి, సోదరుడు అనిల్‌కుమార్‌రెడ్డిలు శుక్రవారం ఇద్దరు వికలాంగులకు ట్రై సైకిళ్లను అందజేశారు. ఇటీవల మందపల్లె, ఒంటిమి ట్టలో పర్యటించినప్పుడు వికలాంగులు 3 చక్రాల సైకిల్ లేక ఇబ్బందులు పడుతున్నామని తన దృష్టికి తీసుకురావడంతో ఈ సైకిళ్లను సమకూర్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజంపేట మున్సి పల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసుల రెడ్డి, మార్కెట్‌కమిటి వైస్ ఛైర్మన్ పోలి మురళిరెడ్డి, పృధ్వీపరెడ్డి, మాజీ డిసిఎంఎస్ ఛైర్మన్ దండు గోపి, మహేశ్వర్‌రెడ్డి, శ్రీహరి, పోలి వేణు, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడుదాం

### - మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి

రామాపురం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:



వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడుదామని టీడీపీ సీనియర్ నాయ కుడు, మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని గువ్వల చెరువు కసిరెడ్డిగారిపల్లె పంచాయతీలో శుక్రవారం ఇంటింటికి పర్యటించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకొని వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించి అభివృద్ధి జరిగేలా చూడాలన్నారు. వైసీపీ అరాచక పాలనకు చరమ గీతంపాడితేనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేవపెట్టిన మేనిఫెస్టో వివరించారు. ఈ కార్యక్రమంలో గువ్వల చెరువు ఎంపీటీసీ మౌలా, రేఖం, ఆంజనేయులు, రాజశేఖర్, శివయ్య, ఉమామహేశ్వర, రమణ, లోకేష్, రాజు, కంచం సుబ్బారెడ్డి, నాగ బసయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలకే అధిక ప్రాధాన్యత

### ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, కొల్లం



రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :

రైల్వేకోడూరు నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, పుల్లంపేట వైసిపి సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పూర్తిస్థాయిలో వైసిపి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. అదేవిధంగా రైల్వేకోడూరు మండలంలోని 21 పంచాయతిల్లో ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని కొరముట్ల అన్నారు. పుల్లంపేట వైసిపి సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో వైసిపి ప్రభుత్వం ముందు ఉన్నదని అన్నారు. నియోజకవర్గంలో 5 మండలాల్లో ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రజాధరణ లభిస్తున్నదని, ఇప్పటికే వైసిపి ప్రభుత్వం రైల్వేకోడూరు నియోజకవర్గంలో జెండా ఎగురవేస్తుందని అన్నారు. ముఖ్యంగా బడుగు, బలహీనవర్గాలు, దళితులు ఎన్నో పథకాలను పొంది అందరికి సమన్యాయం జరిగేవిధంగా కృషి చేస్తున్నారని కొల్లం అన్నారు. ఈ కార్యక్రమంలో 5 మండలాలకు చెందిన ప్రజా వినతులు, మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, గోపి, వినోద్, యజ్ఞం చంద్రశేఖర్, వైఎస్ కరిముల్లా, మహేశ్వర్‌రెడ్డి, కోదూరుమస్తాన్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో టీవీ టెక్నిషియల్స్‌కి స్కిల్స్ అప్‌గ్రేడేషన్ శిక్షణ



రాయచోటి, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో టీవీ టెక్నిషిన్స్‌కి శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు ఆఫ్ స్కిల్స్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ఇండస్ట్రీస్ అధికారి సూరిబాబు, టీవీ టెక్నిషన్స్ స్టేట్ ప్రెసిడెంట్ మధుసూధన్‌రెడ్డి, ఎలక్ట్రానిక్స్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ రీజనల్ కో ఆర్డినేటర్ లాలూ, అన్నమయ్య జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాలోని టీవీ టెక్నిషన్స్‌కి రికగ్నేషన్ ఆఫ్ ప్రియర్ లెర్నింగ్ (ఆర్‌పిఎల్) పథకం కింద ఒక మార్గదర్శక కార్యక్రమం ప్రారంభించబడిందని, ఈ కార్యక్రమం టీవీ సాంకేతిక నిపుణులకు కొత్త సాంకేతికతలతో అత్యాధునిక శిక్షణను అందించడంపై దృష్టి చేయడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని 120 మంది టీవీ టెక్నిషన్స్‌కి రెండు రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, అనంతరం ఢిల్లీలోని ఎలక్ట్రానిక్స్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ద్వారా అసైన్‌మెంట్ కండక్ట్ చేసి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.కార్యక్రమంలో శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, షిరిడి సాయి ఎడ్యుకేషన్ సొసైటి మనోహర్‌రెడ్డి, టీవీ అసోషియేషన్ వైస్ ప్రెసిడెంట్ హరి కిషోర్, ఉస్మాన్‌బాష, పజుల్ రహమాన్ పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో పది పొట్టేళ్లు మృత్యువాత



చిన్నమండెం, ఫిబ్రవరి 2(ప్రభాతవార్త):

మండలంలోని చిన్నర్సు పల్లె గ్రామానికి చెందిన గరుడప్పగారి నరసింహులు అనే రైతుకు చెందిన పది పొట్టేళ్లు కుక్కల దాడిలో మృత్యువాతపడ్డాయి. జీవనోపాధి కోసం పొట్టేలు పెంపకం చేసేవారమని ఇలా కుక్కలు తమ పొట్టేళ్లను పొట్టను పెట్టుకోవడంతో రూ.1.20 లక్షలు నష్టపోయామని బాధిత రైతు నరసింహులు వాపోయారు. ప్రభుత్వం తమను ఆదుకొని న్యాయం చేయాలని కోరారు. గ్రామంలో ఇద్దరు వ్యక్తులకు కుక్కలుగాయపరిచాయని గ్రామస్తులు వాపోయారు.

## 412 మందికి వైద్య పరీక్షలు

దువ్వూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని దువ్వూరు-2 సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద 412 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారులు సురేష్‌బాబు, హేమలత, శ్రీలలితలు తెలిపారు. 412 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశామన్నారు. 8 రకాల నమూనాలు తెలిపామన్నారు. 26 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని వారిలో 25 మందికి కంటి అద్దాలు ప్రభుత్వం ద్వారా సరఫరా చేసేందుకు కృసి చేస్తున్నట్లు కంటివైద్య సహాయకుడు చంద్రమౌళి తెలిపారు. మండల పరిషత్ ఏవో రాజబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

కడప, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:



జిల్లా వ్యవసాయాధికారి ఆదేశాల మేరకు ఎరువుల షాపులను, రైతు భరోసా కేంద్రాలను శుక్రవారం బద్వేలు వ్యవసాయ డివిజన్ వ్యవసాయ సంచాలకులు ఎం.నాగరాజు తనిఖీ చేశారు. ఖాజీపేటలోని ఎరువుల షాపులను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎరువుల దుకాణాల డీలర్లకు, యజమానులకు ఎంఆర్‌పీ ధరలకే విక్రయించాలని, రసీదులు తప్పకుండా ఇవ్వాలని సూచించారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నాగార్చన, రైతు భరోసా కేంద్ర సహాయకులు ప్రశాంత్, మాధురి, రేష్మ పాల్గొన్నారు.

## వైద్య సేవలపై ఆరా తీసిన జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం

సంబేపల్లె, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:



సంబేపల్లె మండలం దుద్యాల గ్రామ ఆరోగ్య ఉప కేంద్రాన్ని జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం శుక్రవారం తనిఖీ చేశారు. ప్రజలకు అందించిన వైద్య సేవలపై ఆరా తీశారు. జిల్లా గణాంకాధికారి ఓబుల్‌రెడ్డి, ఆర్‌సీహెచ్‌డీపీ మునీశ్వర్లు ఉపకేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. ఉప కేంద్ర పరిధి గ్రామంలో అందుతున్న వైద్య సేవలను, 104 సేవలను, వ్యాక్సినేషన్, బాలింతలు, ప్రధానమంత్రి మాతృయోజన తదితర కార్యక్రమాల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్లు బలరాంరాజు, సుగుణ, సీహెచ్‌ఓ డీఈ ఎస్.రాణి, పీహెచ్ఎన్ పూర్ణమ్మ, హెల్త్ సూపర్‌వైజర్లు శివారెడ్డి, హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారానికి పలువురికి ఆహ్వానం



బద్వేలు రూరల్ ,ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త ):

కడపజిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా కొత్తా రవికుమార్, ప్రధాన కార్యదర్శి మిట్టా వెంకట శ్రీహరి, కోశాధికారిగా కాంబోజి గంగాధర్‌తో పాటు జిల్లాలోని ప్రతి మండలస్థాయిలో ఆర్యవైశ్యుల సేవలను గుర్తించి పలువురికి నూతన కమిటిలో అవకాశం కల్పించారు. ఈ నెల 4వ తారీఖున పులివెందులలోని శ్రీ వాసవిఫంక్షన్ హాలు నందు కడపజిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కమిటి ప్రమాణ స్వీకారానికి బద్వేలు పట్టణంలోని ఆర్యవైశ్య ప్రముఖులు పీవీఎన్.ప్రసాద్, కేవి.సుబ్బారావు, రాచపూడి సాయక్రిష్ణ, కొండపల్లి సుబ్బారావు, కనుమర్లపూటి ప్రసాద్, చెవుల వెంకటేశ్వర్లు, తుమ్మలపెంట సురేష్‌బాబు, అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్, నూకల రెడ్డెయ్య,ఎస్‌వి.సుబ్బారావు, కొలిశెట్టి నాగరాజ, రమేష్, పెసల సుబ్రమణ్యంజూటూరు నాగరాజ, రాఘవేంద్ర గ్రాండ్ యాదాళ్ల జయసింహరాజు, పబ్బతి సత్యనారాయణతో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులకు వ్యాపారులకు, ఆహ్వాన పత్రికను అందజేసి ప్రమాణస్వీకారోత్సవాన్ని జయప్రదం చేయాలన్నారు. నూతనంగా ఎన్నికయే కడపజిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా కొత్తా రవికుమార్, ప్రధాన కార్యదర్శి మిట్టా వెంకట శ్రీహరి, కోశాధికారిగా కాంబోజి గంగాధర్ , ఆర్యవైశ్య జిల్లా సంఘ మాజీ అధ్యక్షులు దొంతు సుబ్రమణ్యంతో పాటు పలువురిని మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, సత్యనారాయణలు శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా బద్వేలు పట్టణంలో పలువురు ఆర్యవైశ్యులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా జిల్లా కమిటిలో అవకాశం కల్పించడం వలన ఆర్యవైశ్య నాయకులు, ప్రముఖులకు ప్రత్యేక అభినందనల తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, వైభవ్ ప్రసాద్, చాటకొండు సుబ్బారావు, చీదర్ల వెంకటసుబ్బయ్య, సతీష్‌తోపాటు పలువురు అపార్ట్‌మెంట్ వాసులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీలో మోనికారెడ్డి



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని ఆదర్శ కాలనీలో శుక్రవారం నిర్వహించిన బాబుష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జీ జీ.వి ప్రవీణ్ కుమార్ రెడ్డి సతీమణి మోనికారెడ్డి, సోదరి హరితారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మిని మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కాకి తిరుపతమ్మ, మాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులుయాదవ్, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, కరీముల్లా, పట్నం మాబాష, గగ్గుటూరి గౌస్ మొహీద్దీన్, ద్వారకానగర్ కిట్టు, ద్వారకానగర్ సుధాకర్‌యాదవ్, ఆర్.శ్రీనివాసులరెడ్డి, ఆచార్ల కాలనీ మార్తల ప్రతాప్‌రెడ్డి, హోటల్ మధు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## గాలివీడు ఎస్ఐగా వెంకటప్రసాద్

గాలివీడు, ఫిబ్రవరి 2(ప్రభాతవార్త):



నూతన ఎస్ఐగా యు.వెంకటప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నంద్యాల జిల్లా వెలుగోడు మండలంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ బదిలీపై గాలివీడుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మండలంలో శాంతిభద్రతలపై ప్రత్యేక నిఘా ఉంచనున్నట్లు తెలిపారు. అనంతరం పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ వెంకటశివకుమార్ అన్నమయ్య జిల్లా కేంద్రానికి బదిలీపై వెళ్లారు.

## ఆడుదాం ఆంధ్రాలో కోడూరు క్రీడాకారుల ప్రతిభ

### ప్రోత్సహించిన వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి



రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఆడుదాం ఆంధ్రా క్రీడాకారుల ప్రతిభను రైల్వేకోడూరు నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులు రామిరెడ్డి ధ్వజారెడ్డి చిత్రపటాన్ని ఊరేగించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ఉత్సాహాన్ని, ఆర్థికంగా వెన్నుతట్టి క్రీడల్లో ప్రతిభను కనబరచాలని ఆదేశించడంతో ఎట్టకేలకు పలు క్రీడల్లో అత్యంత విలువైన షీల్డును ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్‌అహ్మద్‌ఖాన్, ఆర్‌డిఓ జి.రామక్రిష్ణారెడ్డి, డివిజన్ పరిధిలోని క్రీడాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వేకోడూరు పట్టణంలో ఎన్నడూ లేని క్రీడాభిమానాన్ని వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో క్రీడాకారులకు ప్రోత్సాహం లభించిందని ధ్వజారెడ్డిని ప్రశంసించారు. ముఖ్యంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో క్రీడాకారులకు దుస్తులు, ఆర్థిక శక్తులు అందించడంలో రామిరెడ్డి ధ్వజారెడ్డికి తిరుగులేదని క్రీడాకారులు ప్రశంసించారు. భవిష్యత్తులో ధ్వజారెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తున్నామని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.